అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక
ఉదయం
తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 102 | బుధవారం 14-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00


2లో

క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్
నిర్మాణానికి శంకుస్థాపన

- 47 అంతస్తులు.. 206 మీటర్ల ఎత్తుతో టీ1, టీ2 టవర్ల నిర్మాణం
- 11 ఎకరాల్లో 37.48 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు
- ట్విన్ టవర్స్ అందుబాటులోకి వస్తే 25 వేల మందికి ఉపాధి
- మంత్రి నారాయణ

గ్రామీణాభివృద్ధికి రహదారుల
బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 2లో



అమరావతి, సత్యదీపిక ఉదయం

గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి

మడ అడవుల సంరక్షణతోనే మానవమనుగడకు భరోసా



- ప్రకృతి సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- వృక్ష సంపద పరిరక్షణకు వాల్టా చట్టం పటిష్టంగా అమలు చేస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నాగబాబు

2లో



విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో దర్శనానికి విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు
చంద్రబాబు-విజయ్ భేటీ

-గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చ

-చెన్నై తాగునీటి అవసరాలు తీర్చాలని కోరిన తమిళనాడు సీఎం



అమరావతి, సత్యదీపిక ఉదయం

విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం

మిగతా 2లో


2లో

పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు
గుడ్ న్యూస్

రూ.204 కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, సత్యదీపిక ఉదయం

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త చెప్పింది. పోస్ట్ మెట్రిక్యులేషన్ విద్యార్థులకు రూ. 204.40 కోట్ల స్కాలర్‌షిప్ నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్కాలర్‌షిప్ వివరాలను సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. 2026--27 విద్యా సంవత్సరానికి గానూ.. 32,976 మంది విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం

మిగతా 2లో

త్వరలో కొత్తగా 22
డయాలసిస్ కేంద్రాలు


2లో

- సేవల విస్తృతికి ప్రభుత్వ ప్రాధాన్యం
- 2025-26లో డయాలసిస్ సేవలకు రూ.197.88 కోట్లు వ్యయం
- ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.90.09 కోట్ల విలువైన సేవలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్



పున్నమి ఘాట్‌లో ఒకే వేదికపై పాల్గొన్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు
'స్త్రీనిధి' భారీ ఊతం

- 48 గంటల్లోనే రు. 3 లక్షల వరకు రుణం
- 3 లక్షల లోపు ఉన్న పీఎంఎఫ్ఎంఇ సబ్సిడీ లోన్స్ ఇప్పుడు స్త్రీ నిధి ద్వారా మంజూరు
- మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- 11 % వడ్డీకే రూ.3 లక్షల స్త్రీనిధి రుణాలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మిగతా 2లో



అమరావతి, సత్యదీపిక ఉదయం

ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా 'స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్' ద్వారా ప్రత్యేక మహిళా పారిశ్రామికవేత్తల రుణ పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘం మహిళకు రూ.3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని, ఒక్కో స్వయం సహాయక సంఘం నుంచి గరిష్టంగా ముగ్గురి చొప్పున అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. 48 గంటల్లోనే రుణం మంజూరు అవుతుందని, వడ్డీ యేడాదికి 11 % మాత్రమే అని మంత్రి తెలిపారు.

ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు

చంద్రబాబు-విజయ్ భేటీ

ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్

నిర్మాణానికి శంకుస్థాపన

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం టెక్నాలజీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా మరో కీలక అడుగు పడింది. ఉద్దండరాయునిపాలెంలోని క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్స్ (టీ1, టీ2) నిర్మాణానికి రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కనే 11 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ రెండు టవర్లు అమరావతికి తలమానికంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. క్వాంటం వ్యాలీలోని మొత్తం 50 ఎకరాల విస్తీర్ణంలో భాగంగా 11 ఎకరాల్లో ట్విన్ టవర్స్ నిర్మాణం చేపట్టనున్నారు. టీ1, టీ2 టవర్లను ఒక్కొక్కటి 47 అంతస్తులతో, 206 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నారు. ఈ రెండు టవర్లలో కలిపి మొత్తం 37,48,847 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణం ఉండనుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు అవసరమైన సదుపాయాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక కార్యాలయ ప్రాంగణాలను (రెడీ టు ఫ్యూచర్ వర్క్ స్పేస్‌లు) ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

క్వాంటం వ్యాలీలో మొత్తం 8 టవర్లు:

క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. తాజాగా శంకుస్థాపన చేసిన ట్విన్ టవర్స్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సుమారు 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు.

విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్

విజయవాడ, కృష్ణమ్మ పరవళ్లు తొక్కే పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలకు మంగళవారం ప్రత్యేక కళ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రతిభతో పున్నమి ఘాట్ సందడిగా మారింది. ముఖ్యమంత్రులు ఇద్దరూ ఒకే వేదికపైకి రావడంతో అభిమానులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు విజయవాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు.తమిళనాడు సీఎం దళపతి విజయ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనడం, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఆహ్వానం పలికి, అపారమైన అభిమానాన్ని చూపించిన విజయవాడ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నదుల అనుసంధానంపై చర్చించేందుకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ విజయవాడ.. మీ అభిమానానికి, నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూవిజయవాడ ఉత్సవ్‌కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విజయ్ సాధించిన విజయమని పేర్కొన్నారు.

రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఏదైనా సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పాటు భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, కావేరి ఐదు నదులను అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్‌కు దళపతి విజయ్ రావడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, శారీరక పరిమితులు ప్రతిభకు అడ్డంకి కావని కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా నిరూపించారని ప్రశంసించారు

. ఉత్సవాల్లో నిర్వహించిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్‌తో పాటు ఆధ్యాత్మికత కూడా సమాజానికి అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వల్లరామయ్య, కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభి, తేజస్వి, టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్.హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉంది. భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నాం.

పల్లె పండుగతో గ్రామీణ రహదారుల అభివృద్ధి:

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాల కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్లు మంజూరు చేశాం. ఆ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం. వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు 161 డొంక రోడ్ల నిర్మాణానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, రైతులు, విద్యార్థులు, స్థానిక ప్రజల ప్రయాణ ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం:

సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరగా ఈ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు, అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అదేవిధంగా, తాగునీటి సమస్యను ప్రస్తావించగా ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద ఇప్పటికే రూ.72 కోట్లతో 391 సింగిల్ విలేజ్ స్కీమ్స్‌ను ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు.

డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు 'స్త్రీనిధి' భారీ ఊతం

డిజిటల్, బయోమెట్రిక్ ప్రక్రియతో పాటు 2024-25 నుంచి 8 అక్టోబర్ 2026 వరకు సుమారు 17.96 లక్షల మంది మహిళలకు రూ.14,467.12 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రూ.4,443.13 కోట్లు వసూలు కాగా గ్రామ సంస్థల కోసం రూ.6 కోట్ల విలువైన 30,000 బయోమెట్రిక్ పరికరాల పంపిణీ చేశామన్నారు. 98% తో ఆదర్శవంతమైన రికవరీ రేటు కూడా నమోదైందని మంత్రి స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జి రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.17 లక్షలకు, గ్రామ సంస్థల పరిమితిని రూ.1.50 కోట్లకు పెంచామన్నారు.

పిల్లల చదువులు, వివాహాలకు 4% వడ్డీ రాయితీతో విద్యా, వివాహ రుణాలు మంజూరు చేయడంతో పాటు పీఎంఎఫ్ఎంఇ పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ రుణాలు, గిరిజన ప్రాంతాల మహిళలకు ప్రత్యేక స్వల్పకాలిక రుణాలు అందిస్తామన్నారు. 2026-27 సంవత్సరపు ఆర్థిక లక్ష్యంలో ఏకంగా రూ.3,000 కోట్లను కేవలం మహిళా పారిశ్రామికవేత్తల రుణాల కోసమే కేటాయించినట్టు మంత్రి పేర్కొన్నారు. రుణగ్రహీత మరణిస్తే కుటుంబానికి ఆసరాగా లోన్ ప్రొటెక్షన్, ప్రమాదవశాత్తు మరణ సహాయ పథకం వర్తిస్తుందన్నారు. మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, డిజిటల్ ఆర్థిక భాగస్వామ్యానికి 'స్త్రీనిధి'ని ఒక ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

త్వరలో కొత్తగా 22 డయాలసిస్ కేంద్రాలు

అమరావతి,మూత్రపిండాల(కిడ్నీ) వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం (పీఎంఎన్‌డీపీ) కింద కొత్తగా మరో 22 కేంద్రాలు త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రోగుల అవసరాలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో పిఎంఎన్‌డిపి కింద 61 కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. వీటికి అదనంగా కొత్తగా రానున్న 22 కేంద్రాల(మొత్తం 83) ద్వారా ఉచిత డయాలసిస్ (రక్తశుద్ధి) సేవలు పేదలకు మరింత చేరువ అవుతాయని వెల్లడించారు. ఇవి కాకుండా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 170 కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ రెండు పథకాల కింద ఉచితంగా అందించే డయాలసిస్ సేవల నిమిత్తం 2025-26లో రూ.197.88 కోట్లు వరకు వ్యయమైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇటీవలి వరకు రూ.90.09 కోట్ల విలువైన డయాలసిస్ సేవల్ని పేద రోగులు పొందారు.

ఇప్పటివరకు 14 కొత్త కేంద్రాలు:

ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం కింద రాష్ట్రంలో 2019కు ముందు 28 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 2019--24 మధ్య 19 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. 2024--25 నుంచి మరో 14 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా ఇప్పుడు 22 కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటిల్లో పలు కేంద్రాల ఏర్పాటులో న్యాయస్థానంలో విచారణ వంటి కారణాలతో జాప్యం జరిగింది. మొత్తం ఈ 22 కేంద్రాలను రోగులకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క డయాలసిస్‌కు ప్రభుత్వం రూ.999 చొప్పున వ్యయం చేయనుంది. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒక్కో డయాలసిస్ సెషన్‌కు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు ఖర్చవుతుంది. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి నెలకు నాలుగైదు సార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తశుద్ధి సేవలు అందుబాటులో ఉండటం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తుంది.

22 కేంద్రాలు..

పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలో పీలేరు ఏరియా ఆసుపత్రి, వైఎస్సార్ కడప జిల్లాలో జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి, మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా జిల్లాలో గన్నవరం సామాజిక ఆసుపత్రి, గుడివాడ ఏరియా ఆసుపత్రి, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బాపట్ల జిల్లాలో అద్దంకి, తిరుపతి జిల్లాలో రైల్వేకోడూరు, సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మడ అడవుల సంరక్షణతోనే మానవ మనుగడకు భరోసా

అమరావతి, మడ అడవుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణకే కాకుండా, మానవ మనుగడకు కూడా అత్యంత కీలకమని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నాగబాబు పేర్కొన్నారు. ఒకప్పుడు పొయ్యిలో కట్టెల కోసం మడ అడవులను విచ్చలవిడిగా నరికివేసి, సహజంగా ఏర్పడిన విలువైన వృక్ష సంపదను నాశనం చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన సంపదను కాపాడుకోవాల్సింది పోయి, దానిని ధ్వంసం చేయడం ద్వారా మన వినాశనాన్ని మనమే కొని తెచ్చుకున్నామన్నారు. మడ అడవులను సంరక్షిస్తే అవి భవిష్యత్తులో మనకు గొప్ప జీవనాధారంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. మంగళవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని సంఘమేశ్వరంలో మడ అడవుల పునరుద్ధరణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. 100 హెక్టార్ల విస్తీర్ణంలో మూడు లక్షల మడ మొక్కలను నాటే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో నాగబాబు స్వయంగా మొక్కలు నాటి, మడ అడవుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెట్లను నరికివేయాలంటే అనేక ఆంక్షలు ఉంటాయి. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలోనూ వృక్ష సంపద పరిరక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో కొన్ని లోపాలు ఉన్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు త్వరలోనే వాల్టా చట్టాన్ని మరింత క్రియాశీలంగా అమలు చేస్తాం.

మొక్క విలువ వెలకట్టలేనిది:

ఒక్కో మొక్క పర్యావరణానికి అందించే ప్రయోజనాలు వెలకట్టలేనివి. అయినప్పటికీ మన చుట్టూ ఉన్న చెట్లను, విలువైన మడ అడవులను నరికివేస్తూ ప్రకృతి సంపదను నాశనం చేస్తున్నా పట్టించుకోకపోవడం ఆందోళనకరం. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, వృక్ష సంపదను కాపాడేందుకు ముందుకు రావాలి. మనం చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి. ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత.

భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత:

ఇల్లు నచ్చకపోతే మరో ఇంటికి మారవచ్చు. ఊరు నచ్చకపోతే మరో ఊరికి వెళ్లవచ్చు. దేశం నచ్చకపోతే మరో దేశానికి వెళ్లిపోవచ్చు. అనుకూలంగా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవడం ఒక్కటే మార్గం.

పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు గుడ్ న్యూస్

ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ నిధుల్లో.. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.101.44 కోట్లు విడుదల చేయగా.. కేంద్ర ప్రభుత్వం రూ.102.96 కోట్లు విడుదల చేసిందన్నారు. మొత్తంగా రూ. 204.40 కోట్లు విడుదల అయినట్లు మంత్రి లక్ష్మణ్ వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ నిధులు ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తామని.. ఆర్థిక కారణాల వల్ల ఏ విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

అమలాపురం మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు..

36 వార్డులకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల...



అమలాపురం , అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం మున్సిపాలిటీలో వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ప్రాధికార సంస్థ నోటిఫికేషన్ విడుదల చేసింది. మున్సిపాలిటీలోని మొత్తం 36 వార్డులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు (జనరల్), అన్‌రిజర్వుడ్ కేటగిరీల వారీగా కేటాయింపుల వివరాలను షెడ్యూల్‌లో పొందుపరిచారు.లినోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఎస్టీ కేటగిరీకి ఒక వార్డును కేటాయించగా, ఎస్సీ కేటగిరీకి ఐదు, బీసీ కేటగిరీకి 12 వార్డులను కేటాయించారు.

ఎస్టీ కేటగిరీకి 32వ వార్డు..

ఎస్సీ కేటగిరీకి (జనరల్)..1, 2, 17 వార్డులు.. (ఉమెన్).. 34, 36 వార్డులు..

బీసీ కేటగిరీకి (జనరల్)..5, 13, 15, 18, 20, 29 వార్డులు.(ఉమెన్)14, 16, 19, 30, 31, 35 వార్డులు..

ఓసి మహిళ..3,4,6,7,8,11,12,23,24,27 వార్డులు..

అన్‌రిజర్వుడ్..9,10,21,22,25,26,28,33 వార్డులు..

అమలాపురం మున్సిపల్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ సమాయత్తం

ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయాలి: పినిపే శ్రీకాంత్..



అమలాపురం, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి) : రానున్న అమలాపురం మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎన్నికల సన్నాహాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అధ్యక్షతన భట్నవిల్లిలోని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసం వద్ద మున్సిపల్ మాజీ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి వార్డులో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందంటూ ప్రజల్లో తమ పార్టీ వాదనలను వివరించాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, వార్డులవారీగా రాజకీయ పరిస్థితులను సమీక్షించడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నాని, ఎస్ఈసీ సభ్యుడు కుడుపూడి భరత్ భూషణ్ , రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి చోల్లంగి సుబ్బారాం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు గొవ్వల రాజేష్, సుంకర సుధతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన సుంకరపాలెం మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు



తాళ్లరేవు అక్టోబర్ 13 సత్యదీపిక ఉదయం విలేఖరిమండలం సుంకరపాలెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు భారతీయ జనతా పార్టీలో చేరారు. మంగళవారం అమలాపురంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, జిల్లా ఇంచార్జి కారంకి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ తిల్లపూడి నాగేశ్వరరావుకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకులు పార్టీలో చేరడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాజీ సర్పంచ్ తిల్లపూడి నాగేశ్వరరావు పార్టీలో చేరిన సందర్భంగా బీజేపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి,

కర్రి చిట్టిబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జి యాళ్ళ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు చీకరమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్పనాతి దత్తాత్రేయ, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, అయినవిల్లి మండల అధ్యక్షుడు ఎనమల వెంకటరమణ, అంబాజీపేట మండలం అధ్యక్షులు కురస ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వీర భద్రునిద్ధునిగద్దెలో శరన్నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు అత్యంత వైభవంగా అష్టోత్తర ప్రసాదాలు నివేదన



గోకవరం అక్టోబర్ 13(సత్య దీపిక ఉదయం విలేకరి)గోకవరంలోని శ్రీ వీరభద్రుని గద్దెలో కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రారంభమయ్యాయిఅమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ అర్చకుల కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అత్తిం కార్తీక్ దంపతుల చే అమ్మవారి కలశ స్థాపన తో పూజలు ప్రారంభమయ్యాయిఅమ్మవారి ఆలయమంతా పుష్పాలంకరణ చేయబడిందిప్రతి సంవత్సరం మాదిరిగా రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ అడపా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులచే అమ్మవారికి ఇచ్చిన గజమాలను గ్రామమంతా ఊరేగిస్తూ పూజలు అందించిన తర్వాత అమ్మవారికి అలంకరించారు. అర్చకులు కిట్టు శర్మ మరియు వేద పండితులచే ఆలయంలో చండీ హోమం నిర్వహించారుపూజల అనంతరం గద్దె కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారుఆర్య వైశ్య యూత్ సభ్యులు అమ్మవారి లడ్డుని కమిటీ సభ్యులకు అందజేశారుఆర్యవైశ్య మహిళల ఆలయంలో లలితా సహస్ర పారాయణ నిర్వహించబడింది

గోకవరంలో శ్రీదేవి చౌక్ కనకదుర్గ అమ్మవారి అత్యంత వైభవంగా 24వ శరన్న నవరాత్రు లో మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు



గోకవరం అక్టోబర్ 13 సత్య దీపిక ఉదయం విలేకరి గోకవరంలో శ్రీదేవి అమ్మవారి ఆలయంలో మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈరోజు ఆలయంలో అత్యంత వైభవంగా చండీ హోమం దాసరి సతీష్ బాబు శ్రీమతి నిత్య కళ్యాణి చక్రయమ్మ దంపతులు చేయించుకున్నారు ఆలయ ప్రధాన అర్చకులు వల్లూరి జగన్నాథ్ శర్మ సుబ్బు శర్మ జగదీష్ ఆలయ అర్చకులు జరిపారు

కూటమి ప్రభుత్వం అభివృద్ధి చూసే వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు..

- ఎమ్మెల్యే ఆనందరావు.



అమలాపురం, అక్టోబరు 13 (సత్య దీపిక ఉదయం విలేకరి) :

రెండున్నరేళ్ల కూటమి పాలనలో సమగ్ర అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీను వీడి టీడీపీలోకి చేరుతున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం తూర్పులంక గ్రామంలో మంగళవారం పల్లె పండుగ 3.ఓ కార్యక్రమంలో భాగంగా రూ.98 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందరావు శుంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని సుమారు 30 మంది వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నేతృత్వంలోని కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది టీడీపీలో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మరింత మంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు.

మండల పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరు మెచ్చి పార్టీలోకి చేరుతున్నారని, రాబోయే రోజుల్లో వందలాది మంది అల్లవరం మండలంలో టీడీపీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇక మీదట ఏ గ్రామం వెళ్లిన అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతోపాటు ఆ గ్రామంలో అభివృద్ధికి ఆకర్షితులవుతున్నారని, పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నవారిని ఆహ్వానిస్తామన్నారు. గత వైసీపీ పాలనలో విధ్వంసమే జరిగిందని, చివరకు ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారని, మళ్లీ ప్రజల్లోకి ఏవిధంగా వెళ్లాలన్న క్రమంలో పరామర్శల వంకతో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఎమ్మెల్యే ఆనందరావు లపై నిరాధార ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశ్చిమల ఏడుకొండలు, దాట్ల గోపీరాజు, కంకిపాటి గోపీ,ఆకుల లక్ష్మణ్ రావు ముత్యాల బాబి, బొక్కా ప్రసాద్, కంకిపాటి వీరబాబు, వేగిరాజు వెంకట రాజు, కండ్రేగుల సత్యనారాయణతోట నర్సింహారావు కైలా శోభనబాబు కొల్లువిస్తుమూర్తి సాంబ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ రాయవరపు శ్రీనివాసరావు, అకాల మృతి.



గోకవరం, అక్టోబర్ 13, (సత్య దీపిక ఉదయం వీలైకరీ):తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డైరెక్టర్, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు రాయవరపు శ్రీనివాసరావు అకాల మృతి చెందారు, గత కొద్ది రోజులుగా హైదరాబాద్ హాస్పటల్లో వైద్యం పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు శ్రీనివాసరావుపార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో ఏఎంసిచైర్మన్ అడపా భరత్ కుమార్, తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, గోకవరం టి.డి.పి టౌన్ అధ్యక్షులు పైలా శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, మండల కార్యదర్శి మండిగ గంగాధర్ చీకట్ల రాజు, యాళ్ల శేషు,టి. డి. పి.బి. సి. నాయకులు పాలాడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోర్త చిట్టిబాబు, బొద్దాని చంటిబాబు, మొదలగు టి.డి.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

‘రామాయణ’ రెండో ట్రైలర్ దసరాకేనా.. అక్టోబర్ 20న మరో భారీ అప్‌డేట్!



భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ అంచనాలు నెలకొల్పుతున్న చిత్రాల్లో ‘రామాయణ’ కూడా ఒకటి. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక గాథలో బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నారు. అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్రానికి సంబంధించిన రెండో థియేట్రికల్ ట్రైలర్‌ను దసరా సందర్భంగా విడుదల చేయనున్నారనే ప్రచారం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.‘రామాయణ’ చిత్రానికి సంబంధించిన రెండో ట్రైలర్‌ను అక్టోబర్ 20, 2026న విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా ముందస్తు టికెట్ విక్రయాలు కూడా ప్రారంభం కానున్నాయని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే రెండో ట్రైలర్ విడుదల తేదీపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. దసరా పండుగ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేస్తే సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది.ప్రధానంగా చూపిస్తూ ఈ కొత్త ట్రైలర్‌ను రూపొందిస్తున్నారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

మైత్రీ మూవీ మేకర్స్ నుంచి మరో రొమాంటిక్ కామెడీ..

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలు, భారీ చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ మరో కొత్త సినిమాను ప్రారంభించింది. ఈసారి ప్రేమ, హాస్యం, కుటుంబ భావోద్వేగాల కలయికతో ఓ వినోదాత్మక ప్రేమకథను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమైంది. ఈ చిత్రంలో జై జాస్తి, ప్రముఖ నటుడు శ్రీకాంత్ కుమార్తె మేధా మేక జంటగా నటించనున్నారు. తాత్కాలికంగా ఈ సినిమాకు ‘చమైత్రీ ఇన్ లవ్’ అనే పేరును ఖరారు చేశారు. ‘ఉప్పెన’ వంటి విజయవంతమైన ప్రేమకథా చిత్రాన్ని అందించిన మైత్రీ మూవీ మేకర్స్.. మరోసారి రొమాంటిక్ కామెడీ కథాంశంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.అబ్బాయి, అమ్మాయి మధ్య ఉండే ప్రత్యేకమైన అనుబంధం, వారి మధ్య చోటుచేసుకునే ఆసక్తికర పరిణామాలు, ప్రేమలోని మధురమైన



అనుభూతులు, హాస్యభరిత సంఘటనలతో ఈ సినిమాను రూపొందించనున్నారు. కుటుంబ భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ, నేటి తరం ప్రేక్షకులకు దగ్గరగా ఉండే కథతో ఈ చిత్రం తెరకెక్కనుంది.ఈ సినిమాలో జై జాస్తి కథానాయకుడిగా నటిస్తుండగా, మేధా మేక కథానాయికగా కనిపించనున్నారు. కొత్త జంటతో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని అందిస్తుందో వెండితెర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామ్ చరణ్ మేనేజర్ కొడుకు



టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన ’మ్యాడ్’ ఫ్రాంచైజీలో రాబోతున్న ’మ్యాడ్ 3’ చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.

అతడి నిర్ణయమే ఫైనల్..

పెళ్లి పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన మమితా



ప్రేమలు సినిమాతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది మలయాళ భామ మమితా బైజు. ఇటీవలే సూర్యతో నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీతోపాటు బెత్లెహామ్ కుటుంబ యూనిట్ సినిమాలతో మంచి హిట్స్‌ను ఖాతాలో వేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయిన ఈ భామ పెళ్లిపై వస్తున్న పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

తాను ఎవరిని పెళ్లి చేసుకుంటాననే విషయంతోపాటు తన జీవితంలోని ప్రతీ స్టెప్‌ను తన సోదరుడు మిథున్ బైజు నిర్ణయిస్తాడని చెప్పింది మమితా బైజు. నేను, నా సోదరుడు మిథున్ బైజు స్నేహితుల కంటే ఎక్కువ. నాకు సంబంధించి ప్రతీ నిర్ణయం మిథునే తీసుకుంటాడు. నా పెళ్లి విషయంలో కూడా మిథున్ తీసుకునే నిర్ణయమే ఫైనల్. నాకు వచ్చే లవ్ ప్రపోజల్స్‌ను హ్యాండిల్ చేసేది కూడా అతడే.. అంటూ కామెంట్ సెక్షన్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మమితా బైజు ఏంటీ..? అని రాసి ఉన్న డైలామాతో కూడిన మినియన్ స్టిక్కర్‌ను పోస్ట్ చ్ట?స్తూ తన పెళ్లిపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టింది.

ధనుష్‌కి నచ్చనిది రాకీ భాయ్‌కి ఎలా నచ్చిందో..? కేజీఎఫ్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన యశ్ ఇటీవల ‘టాక్సిక్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.



కేజీఎఫ్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన యశ్ ఇటీవల ‘టాక్సిక్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. కన్నడంలో కాస్త పర్వాలేదు అనిపించినా ఓవరాల్‌గా సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. ఉత్తర భారతంలో టాక్సిక్ సినిమా తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంది. యశ్ ఈ సినిమాకు ఎందుకు ఇంత సమయం తీసుకున్నాడు అంటూ విమర్శించిన వారు చాలా మంది ఉన్నారు. నెగిటివ్ రివ్యూలు ఓ రేంజ్‌లో దక్కించుకున్న ఈ సినిమా వసూళ్ల విషయంలో బయ్యర్లకు రక్త కన్నీరు మిగిల్చింది అంటూ టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో యశ్ తదుపరి సినిమా ఏంటా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేజీఎఫ్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని టాక్సిక్ సినిమాను ప్రకటించిన యశ్ ఈసారి అంత ఎక్కువ గ్యాప్ లేకుండా వెంటనే కొత్త సినిమాను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ూశ్రీంశీ =ష్ణఽ – ఏడాది తర్వాత బిజీ అయిన ముద్దుగుమ్మ..! యశ్ హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో... కన్నడ సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, అలాగే తమిళ ఇండస్ట్రీకి సంబంధించిన వారు చెబుతున్న దాని ప్రకారం యశ్ కొత్త సినిమా ప్రముఖ దర్శకుడు మిత్రన్ దర్శకత్వంలో ఉండబోతుందట. పి ఎస్ మిత్రన్ దర్శకత్వంలో యశ్ సినిమాకు సంబందించి ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయట. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.



ప్రభాస్ పుట్టినరోజున ‘ఫౌజీ’ టీజర్ రావడం లేదా

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ‘ఫౌజీ’ ఒకటి. ‘సీతారామం’ ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా సినిమా టీజర్ విడుదల కానుందంటూ ఇటీవల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై తాజాగా నిర్మాత మైత్రీ నవీన్ స్పష్టత ఇచ్చారు. ప్రభాస్ పుట్టినరోజున టీజర్ విడుదల చేయడం లేదని వెల్లడించారు. ప్రభాస్ పుట్టినరోజు అక్టోబర్ 23న కావడంతో ‘ఫౌజీ’ నుంచి ప్రత్యేక అప్‌డేట్ వస్తుందని అభిమానులు ఆశించారు. ఈ క్రమంలోనే చిత్ర టీజర్‌ను అదే రోజున విడుదల చేయనున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే తాజాగా ఓ విలేకరి ఇదే విషయాన్ని నిర్మాత మైత్రీ నవీన్‌ను ప్రశ్నించగా, ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు.ప్రభాస్ పుట్టినరోజున టీజర్‌ను విడుదల చేసే ప్రణాళిక లేదని ఆయన స్పష్టం చేసారు. అయితే అభిమానులను ఉత్సాహపరిచే మరో ఆసక్తికరమైన కంటెంట్‌ను అందించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోందని తెలిపారు. దీంతో పుట్టినరోజు సందర్భంగా ‘ఫౌజీ’ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాబోతోందనే ఆసక్తి పెరిగింది. అయితే ఆ ప్రత్యేక కంటెంట్ ఏమిటి? ఫస్ట్ లుక్ పోస్టరా, పాత్రకు సంబంధించిన పరిచయ వీడియోనా, మరేదైనా ప్రత్యేక ప్రకటననా? అనే విషయాలపై ఇప్పటివరకు స్పష్టత లేదు. చిత్రబృందం అధికారికంగా వెల్లడించే వరకు వేచి చూడాల్సిందే.

రవితేజ - వివేక్ ఆత్రేయ సినిమాలో ఆ నటుడు దెయ్యం గా కనిపించ బోతున్నాడా?



మాస్ మహారాజా రవితేజ ఒకప్పుడు సంవత్సరానికి మూడు నాలుగు సినిమాలు చేసేవారు. గత కొంతకాలంగా ఆయనకి సరైన సక్సెస్ లు దక్కడం లేదు. ఎట్టకేలకు శివ నిర్వాణ డైరెక్షన్ లో తెరకెక్కిన ‘ఇరుముడి’ సినిమాతో భారీ కలెక్షన్స్ కొల్లగొట్టి గ్రాండ్ కంబ్యాక్ ఇచ్చాడు. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ‘తులాభారం’ అనే సినిమా చేస్తున్నాడు. రీసెంట్గా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ అనౌన్స్మెంట్ వీడియో వచ్చేసింది. ఈ సినిమాలో రవితేజ తో పాటు ప్రియాంక అరుల్ మోహన్, అనస్వర రాజన్, తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్ ఆత్రేయ గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమా కూడా స్క్రీన్ ప్లే ప్రధానంగా సాగనుందట...

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

సమ్మెలో ఉన్న వీఆర్ఏలకు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు

విద్యార్హతల ఆధారంగా వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలి: గెడ్డం తులసీ భాస్కరరావు, నల్లి శివకుమార్



సఖినేటిపల్లి, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి) : మండలం లోని గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) గత 28 రోజులుగా చేస్తున్న సమ్మెకు రాజోలు నియోజకవర్గ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ నాయకులు గెడ్డం తులసీ భాస్కరరావు, నల్లి శివకుమార్ మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణ నలోకి తీసుకోవాలని కోరారు. వీఆర్ఏల విద్యార్హతలను బట్టి గ్రామ రెవెన్యూ అధికారులుగా (వీఆర్వోలు) పదోన్నతులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వారి సమస్యలను సానుకూలంగా పరిశీలించి, ఉద్యోగుల కోరికలను ఆమోదించేలా చర్యలు తీసుకో వాలని కోరారు. దీర్ఘకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

సవర భవానికి పదోన్నతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస, అక్టోబర్ 13 సత్యదీపిక ఉదయం బ్యూరో : పలాస ఐసీడీ ఎస్ పరిధిలోని లుత్తూరు గ్రామపంచాయతీ ఉగ్రపలియ గ్రామంలో మినీ అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న సవర భవాని మెయిన్ అంగన్వాడీ కార్యకర్తగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మంగళవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గౌతు శిరీష ఆమెకు పదోన్నతి ఉద్యోగ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో పలాస ఐసీడీఎస్ పరిధిలో 30 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలను మెయిన్ అంగ న్వాడీ కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేసింది. ఈ నిర్ణయంతో సంబంధిత కార్యకర్తలకు విధుల నిర్వహణలో మరింత గుర్తింపు లభించనుంది. ఈ కార్యక్రమంలో కవిటి పార్వతి పాల్గొన్నారు.



అద్దంలో కనిపించేది నువ్వు కాదు... మరి అసలు నువ్వు ఎవరు?

ఆత్మజ్ఞానం అన్న పదం వినగానే అదేదో అందరికీ అందని గొప్ప ఆధ్యాత్మిక అనుభవంలా అనిపి స్తుంది. నిజానికి ఆత్మజ్ఞానం అంటే మనల్ని మనం తెలుసుకోవడం. నిత్యజీవితంలో మనకు కలగాల్సిన స్పృహ అది. మన గురించి మనకు రావాల్సిన స్పష్టమైన అవగాహన. మన ఆలోచనలు, భావోద్వేగాలు, కోపాలు, సంతోషాలు ఇవేవీ 'మనం' కాదని గుర్తించడం; ఒక పరిశీలకుడిగా, ఒక సాక్షిగా వీటిని గమనించాలని గ్రహించడమే ఆత్మజ్ఞానం.

అద్దం ముందు నిలబడినప్పుడు అందులో కనిపించేది మన శరీరం తాలూకు ప్రతిబింబం మాత్రమే. అది మనం కాదు. అలాగే, మనం పొందే సంతోషాలు, విచారాలు, ప్రశంసలు, విమర్శలు... ఇవన్నీ మన మనోభావాల తాలూకా ప్రతిఫలనాలు మాత్రమే. వాటి వల్ల మనం ప్రభావితం కాకుండా ఉండటమే నిజమైన ఆత్మజ్ఞానం. కష్ట సమయంలో బాధపడకుండా, సంతోష వేళల్లో పొంగిపోకుండా సమచిత్తంతో ఉండమనేది ఇందుకే. ఆత్మజ్ఞానం పొందడమంటే, మనలోని 'గమనించే శక్తి'ని గుర్తించడమే. ఉదాహరణకు, ఒక పుస్తకం చదువుతున్నప్పుడు దృష్టి అక్షరాల వెంట పరుగులు తీస్తుంటుంది. ఆ సమయంలో మనసులో ఏదైనా ఆలోచన వస్తే, దాన్ని మనం గమనిస్తాం. ఆ గమనించే శక్తే ఆత్మ. మనమంటే ఈ దేహం కాదు, మనసు కాదు, ఆలోచనలు కాదు... వాటన్నింటినీ గమనించే ఒక స్పృహ మాత్రమే. ఈ జ్ఞానం కలిగినప్పుడు అనవసరమైన భయాలు, కోపాలు, అసూయలు ఏవీ మనల్ని ప్రభావితం చేయలేవు. ఈ అద్భుతమైన సత్యాన్ని మన పౌరాణిక గాథలు చాటిచెబుతున్నాయి. కురుక్షేత్రంలో తీవ్రమైన దుఃఖంలో కూరుకుపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీతను ఉపదేశించాడు. 'ఈ దేహం నశించేది, కానీ అందులోని ఆత్మ శాశ్వతమైనది' అని బోధించాడు. ఆత్మజ్ఞానానికి మూలస్తంభమైన ఈ సత్యాన్ని తెలుసుకున్న తర్వాతే అర్జునుడు తన కర్తవ్యాన్ని నిర్వర్తించగలిగాడు. మనం నిత్యమైన ఆత్మస్వరూపులమని తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం. జనకుడికి అష్టావక్రుడు గురువుగా మారి 'నువ్వు శరీరం కాదు, అంతటా వ్యాపించిన ఆత్మవు' అని బోధించి జ్ఞానోదయం కలిగించాడు. దేవతలను పీడిస్తున్న వృత్తాసురుణ్ని సంహరించడానికి దధీచి వెన్నెముకతో వజ్రాయుధాన్ని తయారు చేయాల్సి వచ్చింది. ఆయన తన ప్రాణాన్ని కూడా లెక్క చేయకుండా లోక కల్యాణం కోసం త్యాగం చేశాడు. శరీరం తాను కాదని, కేవలం ఒక సాధనమని ఆయన గ్రహించాడు. ఆత్మజ్ఞాని మాత్రమే తన శరీరాన్ని ఇంత సులభంగా త్యాగం చేయగలడు. ఆత్మజ్ఞాన సాధన అనేది ఎక్కడో దుర్గమ ప్రదేశాల్లో కూర్చుని చేసే తపస్సు కాదు, మనం ఉన్న చోటే మనలోని సత్యాన్ని అర్థం చేసుకోవడం!

ఎ.ఎమ్.సి. చైర్మన్ మాసుమేను మంగ గంగయ్య వారి నివాసంలో

భవానీ మాలధారణ వారికి ఘనంగా బిక్ష



కాకినాడ రూరల్, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం స్థానిక ఇంద్రపాలెం గ్రామంలో యాదవ్‌పేట నందు దసరా శరన్నవరాత్రులు సంద ర్భంగా మంగళవారం ఎ.ఎమ్.సి. చైర్మన్ మాసు మేను మంగ గంగయ్య స్వగృహంలో భవానీ మాత లకు ఘనంగా 108 కి బిక్ష నిర్వహించారు. భవానీలకు ఘనంగా ఎ.ఎమ్.సి. చైర్మన్ దంపతులచే బిక్ష ఏర్పాటు చేసినారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన ఆనంతరం అమ్మ వారి భక్తి పాటలతో వినుసుంపుగా మారు మోగింది. భవానీలతో పాటుగా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారి పాటలకు స్వరం కలిపినారు. తదనంతరం భవాని మాతలకు ప్రసాదం వడ్డన చేసినారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో విజయదుర్గ అమ్మవారు



మండపేట, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): మండ పేట గాంధీ నగర్ రైతు బజార్ వద్ద కొలువై ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మ వారి ఆలయంలో శరన్నవ రాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధ లతో కొనసా గుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళ వారం అమ్మవారిని శ్రీ అన్న పూర్ణాదేవిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. జగన్మాత అన్నపూర్ణాదేవి అలంక రణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ భవాని లకు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మ వారిని దర్శించుకున్నారు. ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు.

మహా శక్తి యాగం కాకినాడ శ్రీ పీఠంలో గాయత్రీ జపం



కాకినాడ, రూరల్ అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం స్థానిక మహా శక్తి యాగం కాకినాడ శ్రీ పీఠం లో గాయత్రీ జపం చేసిన జపతులు 12మంది సూర్యనారాయణమూర్తి 6912 ణ.గోపాలరావు 6500 విశ్వనాథం 6700తురగా సూర్యారావు 11000 ఒ.జనార్దనం 4736 ఈ బీమారావు4000 కె బాబు3456 రాజశేఖర్ 12960 ఆదిత్య4212 ఏం వి ఎస్ ఆర్ మూర్తి 3200చాడ నరసింహమూర్తి 10208శ్రీనివాస్ 2800. టోటల్ జపం 75684 అని పత్రికా పూర్వకంగా తురగా సూర్యారావు. మాట్లాడుతూ తెలిపారు.

సమతా కళ్యాణ మండపం అభివృద్ధికి నూతన కమిటీ పరిశీలన

దళిత, దళిత క్రైస్తవులకు అంకితం చేసేలా అభివృద్ధి - ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు అభినందనలు





సఖినేటిపల్లి, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): మండలంలోని సమతా కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి దళిత, దళిత క్రైస్తవులకు అంకితం చేయాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నూతన కార్య వర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నూతన కమిటీ సభ్యులు సమతా కళ్యాణ మండపం ప్రాంగణాన్ని సందర్శించి, అభివృద్ధి ప్రణాళి కలు, చేపట్టాల్సిన పనులు, వాటి ప్రాధాన్యతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమతా కళ్యాణ మండపం నూతన చైర్మన్‌గా ఎన్నికైన గెడ్డం సింహను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కళ్యాణ మండపం అభివృద్ధికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. మండపానికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించారు. సమతా కళ్యాణ మండపాన్ని ఆధునిక హంగులతో, అన్ని సౌకర్యాలతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి దళిత, దళిత క్రైస్తవ ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిది ద్దాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు సమతా కళ్యాణ మండపం ఎంతగానో ఉపయోగపడుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. మండపం అభివృద్ధి పూర్తయితే సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. అవసరమైన సదుపాయాలను సమ కూర్చి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్య మని తెలిపారు. దళిత, దళిత క్రైస్తవుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమతా కళ్యాణ మండపం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను కమిటీ సభ్యులు, స్థానికులు అభినందించారు. నూతన కమిటీ సమన్వయంతో పనిచేసి, మండపాన్ని త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. సమతా కళ్యాణ మండపం అభివృద్ధి ద్వారా సామాజిక సమానత్వం, ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడతాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఆకుమర్తి ఆశీర్వాదంకు ఇవ్వాలి - మాదిగ సామాజిక వర్గం డిమాండ్

అమలాపురం, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి): నూత నంగా ఏర్పడిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ న్యాయ వాది, కోనసీమ సామాజిక న్యాయపోరాట ఉద్యమాల నాయకుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి.సెల్ అధ్యక్షులు ఆకుమర్తి ఆశీర్వాదంకు ఇవ్వాలని ఆయననే జెడ్‌పి చైర్మన్‌గా ప్రకటించాలని అంబేద్కర్ కోన సీమ జిల్లా మాదిగ సామాజిక వర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. స్వాతంత్రం వచ్చిన 80 సంవత్సరాలనుండి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సి మాదిగ సామాజిక వర్గం వారికి రాజకీయ ప్రాతినిద్యం లేదని నూతనంగా ఏర్పడిన అంబేద్కర్ కోనసీమ జిల్లాలొ అయినా ఎస్సి మాదిగ సామాజిక వర్గం వారికీ జిల్లా చైర్మన్ పదవి కేటాయించి మాదిగ సామాజిక వర్గం వారికీ మద్దతుగా ఉండాలని, తెలుగుదేశం పార్టీలో 30 సంవత్సరాల క్రితం కార్యకర్తగా చేరిన ఆకుమర్తి ఆశీ ర్వాదం నేడు రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు స్థానంలో ఉన్నారని, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎస్సి రిజర్వేషన్ ఫలాలు అందరికి దాక్కలని చేపట్టిన ఉద్యమంలో మంద కృష్ణ మాదిగ అధ్వర్యంలో ఆకుమర్తి ఆశీర్వాదం పనిచేస్తూనే తెలుగుదేశం పార్టీలొ ఉంటూ ప్రస్తుత కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందం సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీలో క్రియశీలకంగా పని చేశారని ఆకుమర్తి ఆశీర్వాదంకు ఇస్తే ప్రభుత్వం మాదిగలకు న్యాయం చేసినట్లు అవుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా మాదిగ ప్రజలు వాదనగా ఉంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మూడు ఎమ్మెల్యే సీట్లు ఒక ఎంపీ సీటు మొత్తం ఈ నాలుగు పదవులు కూడా మాల సామాజిక వర్గానికి అన్ని పార్టీలు ఇస్తున్నాయని, మాదిగ సామాజిక వర్గం అంతా 99.99% కూడా తెలుగుదేశం పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా అండగా ఉందని, మాల సామాజిక వర్గం 95%. వైసీపీకి అనుకూలంగా ఉంటుందని, ఇది నగ్నసత్యం అని, ఇటువంటి తరుణంలో నూతనంగా జరుగుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ ఎన్నికలలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మాదిగ సామాజిక వర్గానికి జిల్లా పరిషత్ సీట్లు చైర్మన్ పదవి కేటాయించినట్లయితే అన్ని సామాజిక వర్గాలు సానుభూతి, మద్దతు మాదిగ సామాజిక వర్గానికి ఉందని కల్వకొలను తాతాజీ(బలమైన కాపు సామాజిక వర్గం) కుడిపూడి సూర్యనారాయణ (బలమైన శెట్టిబలిజ సామాజిక వర్గం) నుండి ఇద్దరు నాయకులతో పాటు అన్ని సామాజిక వర్గాల సామాజిక వేత్తలు, నాయ కులు, ప్రజలు గతంలో అంబే ద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడే సమయంలో మూడు ఎమ్మెల్యే ఒక ఎంపి మొత్తం నాలుగు మాదిగ సామాజిక వర్గా లకే ఇచ్చి నెగ్గించు కుంటా మని జై మాదిగసేవ్ కోనసీమ అంటూ ఇచ్చిన నినాదాలే సాక్షంగా ఉన్నాయని అంబే ద్కర్ కోనసీమ జిల్లా మాదిగ వారు పేర్కొంటున్నారు. ఒకవేళ మాదిగ సామాజిక వర్గానికి సీట్లు ఇవ్వకపోతే గెలుపు ఓటములను మార్చే యగలిగిన జనాభా ప్రతి నియోజకవర్గంలోను ఉన్నారన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈసారి అంబేద్కర్ కోనసీమ జిల్లాలొ మాదిగ వారికీ సిట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీ కి దూరం అయ్యిపోయే అవకాశం ఉంది. మాదిగ వారిఓట్లు వేయని పార్టీలే మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చాయని, దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి నమ్మకంగా మాదిగలు ఓటు వేస్తున్నారని ఇటీవల ఎమ్మెల్సీ పదవి కోనసీమ మాదిగలకు ఇస్తారని ఎంతో ఆశపడ్డామని చివరికి వర్ల రామయ్యకు ఇవ్వటంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులుగా నిరుత్సాహం చెందామని, లోకేష్ పాద యాత్రలో పొదలాడ గ్రామంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలొ మాదిగ వారికీ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా ప్రజల్లో మాదిగలకు సంపూర్ణ మద్దత్తు ఉందని అత్యధిక మెజార్టీతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి సునాయాసంగా కైవసం చేసుకోవచ్చునని కాబట్టి తెలుగుదేశం పార్టీ అధిష్టానం అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా పార్టీ పరంగాను జిల్లా అంతటా తెలిసిన వ్యక్తిగాను అన్ని విధాలా అర్హత కలిగిన అకుమర్తి ఆశీర్వాదంను ప్రకటించి మాదిగలకు న్యాయం చేయాలని ప్రభుత్వాదినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతున్నారు.



పాత బండారులంక ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, లలితా సహస్రనామ అర్చన



అమలాపురం, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి): అమలాపురం రూరల్ మండలం పాత బండారులంక గ్రామంలోని శ్రీ భువ నేశ్వరి సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారం భమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, లలితా సహస్రనామ అర్చన, కుంకుమ పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు సద్గురు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలకు లక్కింశెట్టి నాగ మల్లేశ్వరరావు, భ్రమరాంబ దంపతులు కర్తలుగా వ్యవహరించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, వేదమంత్రాలు, భక్తి మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, చంద్రకళ దంపతులతో పాటు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు – ఇదే ఆలయంలో పవిత్ర మంగళవారం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని వివిధ పుష్పాలతో, సంప్రదా యబద్ధంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, ప్రత్యేక పూజలతో పాత బండారులంక ఆలయం భక్తి వాతావరణంతో కళకళలాడింది.

రెడ్డి చంటి, మామిడిశెట్టి ఏడుకొండలు, అబ్దుల్ బషీరుద్దీన్‌లను

శాలువాలతో సత్కరించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి): రావుల పాలెం మండలం గోపాలపురం గ్రామంలో రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రెటరీగా రెడ్డి వెంకట రామ సుబ్రహ్మణ్యం (రెడ్డి చంటి), మరియు రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ గా మామిడిశెట్టి ఏడుకొండలు మరియు రాష్ట్ర మైనారిటీ విభాగం వైస్ ప్రెసిడెంట్ గా అబ్దుల్ బషీరుద్దీన్ లు నియమితులైనారు వారిని శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.. అనంతరం గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా సాలువలతో సన్మానించారు.



వైద్య, సామాజిక సేవలు, తెలుగు భాషా వికాసంలో చైతన్యరాజుకు జీవిత సాఫల్య పురస్కారం

అమెరికా డల్లాస్ అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రకటన

అమలాపురం, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): వైద్య, విద్యా,సామాజిక సేవా రంగాలతోపాటు తెలుగు భాషా వికాసానికి విశేష సేవలందిస్తున్న గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ కులపతి, అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల అధినేత, చైతన్య గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు)కు అమెరికాలోని డల్లాస్ అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రకటించింది. వైద్య విద్యాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల నిర్వహణలో చైతన్యరాజు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. మూడు ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించి తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలిచారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గ్రామాలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పూర్వ శాసనమండలి సభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా, ఈబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా ఆయన వివిధ బాధ్యతలు నిర్వహించారు. వైద్య, విద్యా, భాషా, సామాజిక రంగాల్లో ఆయన చేపడుతున్న కార్యక్రమాలు పలువురికి



స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. తనకు ప్రతిష్ఠాత్మక జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రకటించిన అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ కమిటీ సభ్యులకు, భూపతిరాజు పండిత్‌కు చైతన్యరాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కుడిపూడి శివన్నారాయణ జన్మదిన వేడుకలు



తాళ్లరేవు, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేఖరి) : పి. మల్లవరం గ్రామంలోని పత్తికొండు కళ్యాణ మండపంలో ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ ఏఎంసీ చైర్మన్, జనసేన నాయకుడు కుడిపూడి శివన్నారాయణ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) హాజరై కుడిపూడి శివన్నారాయణకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుడిపూడి శివన్నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ జన్మదిన వేడుకల్లో ముమ్మిడివరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, కుడిపూడి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కళ్యాణ మండపం సందడిగా మారింది.



పార్టీల మార్పుల నుంచి ప్రజా సమస్యల పోరాటం వరకు.. అసంతృప్తితో స్వతంత్ర బాట పట్టనున్నారా?

రాజోలు, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేఖరి) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలో జెడ్పీటీసీ ఎన్నికల రేసు ఆసక్తికరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. రాజోలు మండలం శివకోడు గ్రామానికి చెందిన చింతా శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీ ఎన్నికల బరిలోకి దిగాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీలతో అనుబంధం కలిగి పనిచేసిన ఆయన, ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ, పార్టీలో తనకు లభించిన పదవిపై అసంతృప్తితో ఉన్నట్లు ఆయన వెల్లడించిన వివరాలు సూచిస్తున్నాయి.

రాజకీయ ప్రస్థానంలో విభిన్న మలుపులు

చింతా శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానం 1992 నుంచి 2000 మధ్య తెలుగుదేశం పార్టీతో ప్రారంభమైంది. అనంతరం 2023--2024 మధ్య జనసేన పార్టీతో అనుబంధం కొనసాగించారు. 2024 నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. అయితే పార్టీలో తనకు అప్పగించిన బాధ్యతలు, పదవి విషయంలో అసంతృప్తి ఉన్నట్లు ఆయన పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వెళ్లాలనే ఆలోచనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

దళిత, పేద ప్రజల సమస్యలపై పోరాటమే లక్ష్యం

చింతా శ్రీనివాస్ తన రాజకీయ, సామాజిక ప్రస్థానంలో దళిత వర్గాలకు ఎదురయ్యే సమస్యలపై పోరాటం చేయడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం లికోనసీమ అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాజోలు మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దళితుల హక్కులు, సామాజిక న్యాయం, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని ఆయన చెబుతున్నారు. రాజకీయ పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇవ్వాలన్నది తన అభిమతమని ఆయన అభిప్రాయం.

విద్యార్హత.. సామాజిక సేవపై ఆసక్తి

తాను నాగాలాండ్ యూనివర్సిటీ నుంచి డిప్లొమా విద్యార్హత పొందినట్లు చింతా శ్రీనివాస్ పేర్కొన్నారు. విద్య, సామాజిక అవగాహన, ప్రజా సమస్యలపై స్పందనతో స్థానిక రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలన్న లక్ష్యంతో ముందుకు



సాగుతున్నట్లు వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంటెలిజెన్స్ విభాగంలో జనరల్ సెక్రటరీ పదవి ఉన్నప్పటికీ, ఆ బాధ్యత తన అభిరుచికి అనుగుణంగా లేదనే అసంతృప్తి ఆయనలో ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల నేపథ్యంలో పార్టీ రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వతంత్రంగా పోటీ చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే సవాళ్లు తప్పవా?

రాజోలు జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలంటే స్థానిక ప్రజల మద్దతు, గ్రామస్థాయి పరిచయాలు, కార్యకర్తల సహకారం కీలకం కానున్నాయి. దళిత, బలహీన వర్గాల సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటం ఓటర్లలో ఎంతవరకు ప్రభావం చూపుతుంది? పేద ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళితే ప్రజల ఆదరణ లభిస్తుందా? రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా స్వతంత్ర అభ్యర్థిగా తన సత్తా చాటగలరా? అన్నది ఆసక్తికరంగా మారనుంది.



టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్ విజేతలకు ఎమ్మెల్యే గౌతు శిరీష బహుమతుల ప్రదానం

పలాస, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన స్వర్ణ క్రీడోత్సవం-- 50వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల, మహిళల టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథిగా హాజరై, వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని తెలిపారు. టెన్నికాయిట్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలను అభినందించి, వారి ప్రతిభను



ప్రశంసించారు. స్వర్ణ క్రీడోత్సవం నిర్వహణతో క్రీడాకారుల్లో ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు టెన్నికాయిట్ క్రీడ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సరస్వతీ గాన సభ 123వ వార్షిక దసరా సంగీత, నృత్య నాటకోత్సవములు



కాకినాడ, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం): కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక సంస్థ సూర్యకళామందిరం నందు సరస్వతీ గాన సభ కాకినాడ.మొదటి విడత.123వ వార్షిక దసరా సంగీత, నృత్య నాటకోత్సవములలో భాగంగా మూడవరోజు నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా నెల్లూరు వారు శాక్సోఫోన్ పై కళానందీశ్వర గ్రహీత, కంచి ఆస్థాన విద్వాంసులు జె.వి. సురేష్ వారిచే,రాగ కల్పనా నిధి, కంచి ఆస్థాన విద్వాంసులు పి. వాసు వారిచే ఎయిర్ ఆర్టిష్ట, కాకినాడ లయ విద్యా ప్రవీణ వెంటూరి వెంకట రామారావు డోలు వాయిస్తూ కాకినాడ వెంటూరి సురేష్ కుమార్ డోలు వాయిస్తూ కాకినాడ పెరవలి శ్రీరామ్ డోలు పై వాయిద్యం ప్రేక్షక మహాశయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.సూర్యకళామందిరం ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో సూర్య కళామందిర్ సరస్వతీ గాన సభ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు

కోనసీమ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో ఒక్క స్థానం కూడా ఎస్సీలకు

కేటాయించకపోవడం అన్యాయం : వైస్సార్‌సీపీ నేత కాశి రామకృష్ణ

అమలాపురం, అక్టోబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవుల రిజర్వేషన్ల కేటాయింపులో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు మీద ఏర్పడిన జిల్లాలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జనాభా, ఓటర్లు గణనీయంగా ఉన్నప్పటికీ, నాలుగు మున్సిపాలిటీల్లో ఒక్క చైర్‌పర్సన్ పదవిని కూడా ఎస్సీలకు కేటాయించక పోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం అమలాపురం మున్సిపాలిటీని అన్‌రిజర్వ్‌డ్ (జనరల్), రామచంద్రపురం మున్సిపాలిటీని బీసీ జనరల్, ముమ్మిడివరం మున్సిపాలిటీని బీసీ మహిళ, మండపేట మున్సిపాలిటీని అన్‌రిజర్వ్‌డ్ (జనరల్)గా కేటాయించారని తెలిపారు. ఈ నాలుగు స్థానాల్లోనూ ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడం ఆందోళనకరమని కాశి రామకృష్ణ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గాల పట్ల వివక్ష చూపుతోందనే విమర్శలకు ఈ రిజర్వేషన్ల కేటాయింపు తావిస్తోందని అన్నారు. రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా అన్ని సామాజిక వర్గాలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి న్యాయంగా దక్కాల్సిన రాజకీయ అవకాశాలను విస్మరిం చడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయ పడ్డారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవుల రిజర్వేషన్ల కేటాయింపును పునఃపరిశీలించాలని కోరారు. జనాభా నిష్పత్తి, వర్తించే రిజర్వేషన్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించక పోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందని, ఈ అంశంపై ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని కాశి రామకృష్ణ హెచ్చరించారు.









(తిక్కిరెడ్డి శ్రీనివాస్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రతినిధి) (సత్యదీపిక ఉదయం) :
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం విక్రయాలపై నియంత్రణ కొరవడిందా? అధికారిక మద్యం దుకాణాలకు అదనంగా గ్రామగ్రామాన బెల్ట్‌షాపులు పుట్టుకొస్తున్నాయా? నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లోనూ మద్యం విక్రయాలు సాగుతున్నాయా? బాటిల్‌పై ముద్రించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? ఇవే ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. నిబంధనలు ఒకవైపు.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోవైపు! అన్నట్లుగా మద్యం విక్రయాల వ్యవహారంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన అధికారులు క్షేత్ర స్థాయిలో ఏం చేస్తున్నారు? ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారా? లేక ఫిర్యాదులు వచ్చినప్పుడే స్పందిస్తున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

బెల్ట్‌షాపుల వెనుక లక్షల రూపాయల వ్యవహారమా?

జిల్లాలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో అనధికారిక మద్యం విక్రయాలు సాగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణ కోసం రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పెట్టుబడి పెడుతున్నారన్న ప్రచారం స్థానికంగా చర్చకు దారితీస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవమెంత? ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టి అనధికారికంగా మద్యం విక్రయించే పరిస్థితులు ఉన్నాయా? ఉంటే వాటి వెనుక ఎవరున్నారు? కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు, నెలవారీ మామూళ్ల వ్యవహారంపై వినిపిస్తున్న ప్రచారం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్ర నిర్ధారణ అవసరం. సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ఉంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ఎమ్మార్పీ కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారా?

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మద్యం విక్రయించాల్సి ఉండగా, కొన్ని దుకాణాల్లో బాటిల్‌పై ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అదనపు ధర ఎందుకు చెల్లించాలని ప్రశ్నిస్తే వినియోగదారులకు సరైన సమాధానం దొరకడం లేదన్న విమర్శలూ ఉన్నాయి. మద్యం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడి నుంచి అదనపు మొత్తాన్ని వసూలు చేస్తే, రోజువారీ విక్రయాల లెక్కన ఈ వ్యవహారం ఎంత పెద్దదిగా మారుతుంది? ఆ అదనపు సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్తోంది? ఇటువంటి వసూళ్లను అరికట్టేందుకు తనిఖీలు ఎక్కడ జరుగుతున్నాయి? అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బిల్లులు, ధరల పట్టికలు, విక్రయాల వివరాలను పరిశీలించాలి. అధిక వసూళ్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి హెచ్చరికలు.. క్షేత్రస్థాయిలో అమలు ఏది?

గతంలో కోనసీమ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న అంశం వెళ్లినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమన్న హెచ్చరికలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం జిల్లాలో పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత అవసరం. ముఖ్యమంత్రి స్థాయిలో ఇచ్చే ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? మద్యం దుకాణాలపై అధికారులు ఎన్ని తనిఖీలు నిర్వహించారు? అధిక ధరల వసూళ్లపై ఎన్ని ఫిర్యాదులు అందాయి? ఎన్ని కేసులు నమోదయ్యాయి? అక్రమ విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.

రాత్రివేళల్లోనూ విక్రయాలా? సమయపాలన ఎక్కడ?

కొన్ని ప్రాంతాల్లో నిర్ణీత సమయాలకు మించి మద్యం అందుబాటులో ఉంటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిక దుకాణాల విక్రయ సమయాలు, వాటి వెలుపల జరుగుతున్న అనధికారిక విక్రయాల మధ్య తేడాను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో మద్యం విక్రయాల సమయాలపై అమలైన ఆంక్షలను గుర్తుచేస్తున్న కొందరు, ప్రస్తుత పరిస్థితుల్లో నియంత్రణ ఎలా ఉందని ప్రశ్నిస్తున్నారు. అయితే, గత విధానాలతో పోల్చడం కంటే ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ఏమిటి? వాటిని ఎంతవరకు పాటిస్తున్నారు? అన్న అంశాలపై అధికారిక స్పష్టత అవసరం. దుకాణాలను వేలం ద్వారా దక్కించుకున్న నిర్వాహకులు లైసెన్సు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం చేస్తున్నారా? అనధికారికంగా మద్యం విక్రయించే కేంద్రాలపై నిఘా ఉందా? అన్నది తేలాల్సి ఉంది.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. సామాన్యుడి జేబుకు చిల్లు!

అక్రమ మద్యం విక్రయాలు నిజంగా జరుగుతున్నట్లయితే, వాటి ప్రభావం కేవలం చట్ట ఉల్లంఘనకే పరిమితం కాదు. అనధికారిక విక్రయాల వల్ల ప్రభుత్వ నియంత్రణకు వెలుపల వ్యాపారం పెరిగే ప్రమాదం ఉంది. ధరలపై నియంత్రణ బలహీనపడితే వినియోగదారులే అదనపు భారాన్ని మోయాల్సి వస్తుంది. ఒకవైపు కుటుంబ ఖర్చులు పెరుగుతుంటే, మరోవైపు మద్యం కోసం అధిక మొత్తాలు వెచ్చించాల్సిన పరిస్థితి సామాన్య కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీయవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉండటం యువతపై, కుటుంబ సంబంధాలపై, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం నియంత్రణ అనేది ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, సామాజిక బాధ్యతతోనూ ముడిపడి ఉన్న అంశం.

గుడి, బడి సమీపాల్లో విక్రయాలపై నిఘా ఏది?

గ్రామాల్లో జనావాసాల మధ్య, ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థల పరిసరాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు ఉంటే వాటిని అధికారులు తక్షణమే పరిశీలించాలి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విక్రయ కేంద్రాలను గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
మద్యం దుకాణాల పరిసరాలు, అనుమానాస్పద విక్రయ కేంద్రాలు, రాత్రివేళల్లో జరుగుతున్న విక్రయాలపై సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తేనే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వస్తుంది. ఆరోపణలను నిర్ధారించకుండా ఎవరినీ దోషులుగా ప్రకటించడం సరికాదు. అదే సమయంలో ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడం కూడా సమంజసం కాదు.

అధికారులారా.. ప్రజలకు సమాధానం చెప్పండి!

కోనసీమ జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలకు తెరదించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎక్సైజ్ శాఖతో పాటు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి. – జిల్లాలో బెల్ట్‌షాపులపై ఎన్ని ఫిర్యాదులు అందాయి?
– అక్రమ మద్యం విక్రయాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు?
– ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
– నిర్ణీత సమయాలకు మించి విక్రయాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులపై విచారణ జరిగిందా? – నిబంధనలను ఉల్లంఘించిన దుకాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
ఈ వివరాలను వెల్లడిస్తేనే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు సమాధానం లభిస్తుంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఆరోపణల్లో వాస్తవం లేకుంటే ఆ విషయాన్ని కూడా ఆధారాలతో స్పష్టం చేయాలి.

చివరికి.. నిబంధనలు అమలయ్యేది ఎప్పుడు?

అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు? ఎమ్మార్పీ ఉల్లంఘనలకు ముగింపు ఎప్పుడు? బెల్ట్‌షాపులపై సమర్థవంతమైన నిఘా ఎప్పుడు? ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు యంత్రాంగం కార్యాచరణ ఎప్పుడు? ప్రజల ప్రశ్నలు ఇవే. సంబంధిత అధికారులు స్పందించి, కోనసీమ జిల్లాలో మద్యం విక్రయాలపై వాస్తవ పరిస్థితిని వెల్లడించాల్సిన అవసరం ఉంది.
ప్రజాస్వామ్యంలో అధికార యంత్రాంగం బాధ్యత ప్రజలకు జవాబుదారీతనం చూపడం. ఆరోపణలపై విచారణ, నిబంధనల అమలు, తప్పు చేసిన వారిపై చర్యలు – ఇవే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే మార్గాలు.





ఏలూరు, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి) : ఏలూరు టోల్ ప్లాజా వద్ద ఆర్టీవో అధికారులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. ముఖ్యంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలను నిలిపివేసి తనిఖీలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ తనిఖీల సందర్భంగా ఆర్టీవో అధికారి వాహనంలో ఉండగా, ఒక ప్రైవేట్ వ్యక్తి లారీ డ్రైవర్లతో మాట్లాడుతున్నట్లు కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

అధికారిక విధుల్లో ప్రైవేట్ వ్యక్తి పాత్ర ఏమిటి?

ప్రభుత్వ శాఖకు చెందిన అధికారి నిర్వహించాల్సిన తనిఖీల్లో ప్రైవేట్ వ్యక్తి ఏ హోదాలో పాల్గొంటున్నారు? ఆయనకు అధికారికంగా ఏవైనా బాధ్యతలు అప్పగించారా? లారీ డ్రైవర్లతో ఆయన మాట్లాడాల్సిన అవసరం ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
సదరు ప్రైవేట్ వ్యక్తి లారీ డ్రైవర్లతో మాట్లాడి ఒప్పందాలు కుదుర్చుకునేందుకే అక్కడ ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, వాటిని నిర్ధారించే ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న వ్యవహారాలపై పారదర్శకంగా విచారణ జరపాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించేనా?

టోల్ ప్లాజా వద్ద జరుగుతున్న తనిఖీల విధానం, ప్రైవేట్ వ్యక్తి పాత్ర, అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై తీసుకుంటున్న చర్యల వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. నిబంధనల ప్రకారమే తనిఖీలు జరుగుతున్నాయా? విధుల నిర్వహణలో పార దర్శకత పాటిస్తున్నారా? అన్న అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అయితే అక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్టీవోను అతని గురించి అడగ్గా అవును అతను మా కోసం పని చేస్తున్నారని తెలపడం కోస మెరుపు...!



లచ్చి పాలెం ఇంజరం గ్రామపంచాయతీలో రెండు మంచినీటి ట్యాంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



తాళ్లరేవు, అక్టోబర్ 13 (సత్యదీపిక ఉదయం విలేకరి) – మండల పరిధిలోని లచ్చిపాలెం, ఇంజరం గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకులను ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతనంగా నిర్మించిన మంచినీటి ట్యాంకులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరం అందించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులతో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ, మండల సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వేగేశ్న భాస్కర్ రాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ టేకుమూడి లక్ష్మణరావు,ముమ్మిడివరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకెళ్ళ నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కోండేపూడి నూకరాజు, కాట్రు వీరేశ్వరరావు, స్థానిక నాయకులు కావూరి శ్రీనివాస్, రేలంగి శ్రీకాంత్, శీలం అంజి, మోర్తా భైరవ స్వామి, దడాల సువర్ణలత, పంపన శ్రీనివాస్, దొమ్మేటి కోటేశ్వరరావు, గుత్తుల నూక రాజు, పంపన రామనారాయణ, కూటమినాయకులు పాల్గొన్నారు.

పలాస - కాశీబుగ్గలో రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి

హెచ్‌ఏఎం నిధులతో 21 రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస, అక్టోబర్ 13(సత్యదీపిక ఉదయం బ్యూరో): పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రహదారి సౌకర్యాల అభివృద్ధికి రూ.25 కోట్లతో చేపట్టనున్న పనులకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన చేశారు. హెచ్‌ఏఎం (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) పథకం ద్వారా మంజూరైన నిధులతో మొత్తం 21 ప్రాంతాల్లో బీటీ, సీసీ రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, గ్రామాలు, అంతర్గత వీధులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా ఈ పనులను రూపొందించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, పారిశ్రామిక ప్రాంతాలు, జాతీయ రహదారి, ప్రభుత్వ కార్యాలయాలు, నివాస ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపడేలా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం కల్పించారు.

21 ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం – పురుషోత్తపురం ఎర్రచెరువు గట్టు నుంచి పారిశ్రామిక ప్రాంతం వరకు, నర్సిపురం కాలనీలో, నెమలి–నారాయణపురం గ్రామాల మధ్య, ఐటీఐ కళాశాల ప్రధాన రహదారి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రహదారులు నిర్మించనున్నారు. అలాగే ఎంఆర్వో కార్యాలయం ప్రధాన రహదారి నుంచి మంకినమ్మ ఆలయం ఎదురుగా ఉన్న వీధి వరకు, జయరామ చంద్రపురంలో అత్తడవారి వీధి వరకు, పోతనపల్లి నుంచి జగన్నాథసాగరం సమీపంలోని అయ్యప్ప స్వామి ఆలయం వరకు సీసీ రహదారులు వేయనున్నారు. రాజాం ప్రధాన రహదారి నుంచి మీలగారంపాడు, మొగిలిపాడు జాతీయ రహదారి నుంచి అడవి కొత్తూరు, జాతీయ రహదారి నుంచి పరసంబ గ్రామం వరకు రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. కేటీ రోడ్డు గంటాయత్ జంక్షన్ నుంచి ఉదయపురం దేకూరు కొండ వరకు, కాశీబుగ్గ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు, వినాయక ఆలయం నుంచి పారిశ్రామిక ప్రాంతం వరకు కూడా పనులు చేపట్టనున్నారు.

వివేకానంద నగర్ నుంచి అన్నపూర్ణ ఆశ్రమం వరకు, గౌతమ్ వీధి జంక్షన్ నుంచి భద్రమ్మ కోనేరు వరకు, అంతరాకుడ్డ చెరువు నుంచి ఎంపీఈపీ పాఠశాల వరకు, మొగిలిపాడు జంక్షన్ నుంచి ఇందిరా చౌక్ వరకు రహదారులను అభివృద్ధి చేయనున్నారు. రోటరీ నగర్‌లో సూడికొండ ప్రధాన రహదారి నుంచి చిలకల వీధి చివరి వరకు, నీలాపురం కాలనీ నుంచి నీలాపురం గ్రామం వరకు, మహారాణిపేటలో సీసీ రహదారి నుంచి పంప్‌హౌస్ వరకు, అడవికొత్తూరు జంక్షన్ నుంచి కోసంగిపురం గ్రామం వరకు మిగిలిన పనులు చేపట్టనున్నారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు – ఈ రహదారి పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజల రోజువారీ రాకపోకలు సులభతరం కానున్నాయి. కాలనీలు, గ్రామాల మధ్య అనుసంధానం మెరుగు పడటంతో పాటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక ప్రాంతాలకు చేరుకోవడం సులభం కానుంది. హెచ్‌ఏఎం ద్వారా మంజూరైన రూ.25 కోట్లతో చేపట్టనున్న ఈ 21 పనులు పలాస––కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడనున్నాయి.

శ్రీ పూజిత బ్యాటరీ వర్క్స & జనరల్స్

GREEN STAR REAL STAR
POWERING A BRIGHTER TOMORROW

బ్యాటరీలు | హోమ్ యూపీఎస్ | అమ్మకాల & సర్వీస్ | జనరల్స్



నమ్మకమైన బ్యాటరీలు...
మీ అవసరాలకు సరైన పరిష్కారం!

గణపతి శ్రీరామ్ లాడ్జ్ కాంప్లెక్స్
APSRTC కాంప్లెక్స్ సమీపంలో,
సీతాపతిరావు పేట, అమలాపురం,
ఆంధ్రప్రదేశ్ 533201

9347822437

యజమాని: కె. భీమేశ్వర రావు

Also Available
- Exide Batteries
- Luminous Batteries
- Inverter & UPS
- All Vehicle batteries.



SNS SANTHINIKETHAN EM SCHOOL

శాంతినికేతన్ (E.M) స్కూల్

తల్లి లాంటి శిక్షణ ! తండ్రి లాంటి రక్షణ !!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యా సంస్థ



ADMISSIONS OPEN
For class nursery to VII
PODALADA

డైరెక్టర్ & ప్రిన్సిపాల్: బి.నాగరాజు
(M.A., H.P.T.D.Ed)
సెల్: 95056 53777, 91779 99179

ప్రో॥ : జేనివాస్ కోళ్ల

9440881507
9493474507
kollasrinuvasarao@gmail.com

లక్ష్మీ ఫోటోగ్రఫీ





కలర్ ల్యాబ్ స్టూడియో ఫ్లెక్స్

- బర్త్‌డే కార్డ్స్
- విజిటింగ్ కార్డ్స్
- మెచ్యూర్ ఫంక్షన్ కార్డ్స్
- స్టిక్కర్ & బోర్డ్ ప్రింటింగ్
- ఫోటో లామినేషన్స్
- HD వీడియో మిక్సింగ్

వివాహాది శుభకార్యములకు
HD వీడియో షూటింగ్,
డిజిటల్ ఫోటోస్ & ఆల్బమ్స్

